తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ
సోమవారం 30 సెప్టెంబర్ 2024
పేజీలు : 22

# మూసీ నిర్వాసితులకు న్యాయం చేస్తాం


హైదరాబాద్



మూసీ నిర్వాసితులకు న్యాయం చేస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పేదవారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి శ్రీధర్‌బాబు మాటిచ్చారు. అందరినీ కాపాడుకునే బాధ్యత తమ ప్రభుత్వానిదని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హైదరాబాద్‌ను వరల్డ్ బెస్ట్ సిటీగా - మిగతా2లో

# పొమ్మన్నా.. పోరు కదా!





తెలంగాణ కాంగ్రెస్‌ను ఆడించే పోస్టు.

ఆ పోస్టుకు అంత డిమాండ్ ఉందా! అంటే?

పార్టీలో ఇన్వాల్వ్ అయి దూకుడుగా వ్యవహరించారని టాక్!

కొత్త నియామకం జరిగినా? ఆమె రెక్వెస్ట్ కన్సిడర్!

ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి

దశాబ్ద కాలం ఎదురుచూపుల తరువాత కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. గడ పదేళ్లు ఎన్నో ఒడుదుడుకులు చూసింది ఆ పార్టీ. ఎంతో మంది కేడర్‌ను కోల్పోయింది. పదేళ్ల పాటు పార్టీని నమ్ముకుని ఉన్న వారి సంఖ్య కూడా తక్కువే. చాలా మంది సీనియర్లు పార్టీని వీడి మరో పార్టీ గూటికి చేరినా కొంత మంది మాత్రం అన్నిరకాల పరిస్థితులను దీటుగా ఎదుర్కొని ముందుకు సాగారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డిలో కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆ పార్టీలో కొంత ఊపు వచ్చింది. అదే ఊపును కొనసాగించిన పార్టీ చివరకు రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకుంది. కట్‌చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి పది నెలలు కావస్తోంది. అయితే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జిగా దీపాదాస్ మున్షీ కొనసాగుతున్నారు. ఆమె వైఖరి ఇప్పుడు పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ చర్చకు దారితీస్తోంది. గతంలో పార్టీలో చేరికల విషయంలో ఆమె పార్టీలో ఇన్వాల్వ్ అయి దూకుడుగా వ్యవహరించారని టాక్. అయితే పార్టీ వ్యవహారాల్లో ఊహించిన దానికంటే - మిగతా2లో

# బామ్మర్దికేమో అమృతం..! పేదలకు విషమా..!!



- రేవంత్ రెడ్డీ చూడు.. నీ ధన దాహం ఎంత పని చేస్తోందో
- రేవంత్ రెడ్డి రూ.1.50లక్షల కోట్ల ధన దాహానికి లక్షల మంది ప్రజలు నిరాశ్రయులు కాబోతున్నారు
- పేదల బతుకులతో ముఖ్యమంత్రి చెలగాటం ఆడుతున్నారు
- ప్రభుత్వం కూల్చివేతలు తట్టుకోలేక ప్రజలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు
- కూల్చివేతలతో ప్రజల గుండెలు పగిలిపోతున్నాయి.
- బామ్మర్దితో లీగల్ నోటీసు పంపితే.. నీ ఇల్లీగల్ దందాల గురించి మాట్లాడడం బంద్ చేస్తా అనుకుంటున్నావా..?

హైదరాబాద్

మూసీ పరివాహక ప్రాంత ప్రజల్ని తెలంగాణ సర్కార్ తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రూ.1.50లక్షల కోట్ల ధన దాహానికి లక్షల మంది ప్రజలు నిరాశ్రయులు కాబోతున్నారని ఆయన మండిపడ్డారు. పేదల బతుకులతో ముఖ్యమంత్రి చెలగాటం ఆడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం కూల్చువేతలు తట్టుకోలేక ప్రజలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని కేటీఆర్ ఆరోపించారు. రెక్కలు ముక్కలు చేసుకుని కట్టుకున్న ఇళ్లు కళ్లెదుటే కూల్చివేస్తుంటే ఆ బాధ ఎలా ఉంటుందో తెలుసా రేవంత్ రెడ్డి? అంటూ ప్రశ్నించారు. ట్విటర్ వేదికగా తెలంగాణ సర్కార్, సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.1.50లక్షల కోట్ల ధన దాహానికి ఒకటా రెండా హైదరాబాద్ నగరంలోని లక్షల మంది జీవితాలు చెల్లాచెదురవుతున్నాయి. నగరం రోదిస్తోంది. కూల్చివేతలతో ప్రజల గుండెలు పగిలిపోతున్నాయి. వారి ఇళ్లు చెదిరిపోతున్నాయి. ఆడబిడ్డల ఆవేదనలు, ఇంటి పెద్దల శాపనార్థాలతో నగరం రోదిస్తోంది. రెక్కలు ముక్కలు చేసుకుని కట్టుకున్న కుటీరాలను కన్నబిడ్డలకు ఇవ్వలేకపోతున్నామని తల్లిదండ్రులు - మిగతా3లో

# కేబినెట్‌లో చోటు దక్కేదెవరికి?

-మొదటిపేజీ తరువాయి

ఆమె ఎక్కువ జోక్యం చేసుకుంటుండడంతో పార్టీ నేతలను అసంతృప్తికి గురిచేసింది.

అంతేకాకుండా ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లోనూ ఆమె ఇన్వాల్వ్ అవుతుండడంతో రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఆగ్రహంతో ఉన్నారు. ఆమెకు చెప్పలేక అయోమయంలో ఉన్నారు.

అయితే ఇదే విషయాన్ని ఇటీవల పలువురు పార్టీ ముఖ్యనేతలు కాంగ్రెస్ హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లారు. దాంతో ఆ సమయంలో ఆమె మార్పు తప్పనిసరి అనే టాక్ నడిచింది. ఈ విషయం కాస్త మున్షీ చెవిన పడింది. దాంతో ఆమె తన సీటును కాపాడుకునే ప్రయత్నంలో ఉండిపోయారు. వెంటనే హుటాహుటిన హైకమాండ్ వద్దకు వెళ్లారు. పార్టీ పెద్దలను కలిశారు. మరికొన్ని రోజులపాటు తాను తెలంగాణ ఇంచార్జిగా కొనసాగుతానని రిక్వెస్ట్ పెట్టుకున్నారు. ఆమె ఇక్కడే పాతుకుపోవాలని ప్రయత్నించారు. దాంతో హైకమాండ్ కూడా ఆమె రెక్వెస్ట్‌ను కన్సిడర్ చేసినట్లు తెలిసింది.

తెలంగాణ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జిగా రాహుల్ గాంధీ అనుచరుడు నియామకం అవుతున్నట్లు ప్రచారం జరిగింది. ఛతీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ భగేల్ నియామకం అవుతున్నారని టాక్ వినిపించింది. కానీ మున్షీ అభ్యర్థనతో వెనక్కి తగ్గినట్లు సమాచారం.

అయితే మున్షీ వ్యవహారం పార్టీలో రోజురోజుకూ కోపానికి దారితీస్తోంది. రాష్ట్రంలో ఇంతకాలం తరువాత అధికారంలోకి రావడంతో చాలా మంది ఆశావాహులు నామినేటెడ్ పదవుల కోసం వేచి చూస్తున్నారు. ముందు నుంచి పార్టీని పట్టుకొని ఉన్న వారికి కాకుండా మున్షీ ఇష్టారాజ్యంగా జోక్యం చేసుకొని పలువురిని రెకమండ్ చేస్తున్నారట. ఆ విషయం కాస్త రాష్ట్ర కాంగ్రెస్ పెద్దలకు నచ్చడం లేదు. నామినేటెడ్ పోస్టుల్లో జోక్యం చేసుకోవడానికి వారు తట్టుకోలేకపోతున్నారు. అటు కార్యకర్తలు సైతం మున్షీపై కోపంతో ఊగిపోతున్నారు. పార్టీ కోసం ముందు నుంచి కష్టపడిన వారిని కనీసం గాంధీభవన్ మెట్లు తొక్కనివ్వడం లేదని ఆమెపై ఫైర్ అవుతున్నారు. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఇప్పుడు గాంధీభవన్ వర్గాల్లో పూర్తిగా ఇదే చర్చ నడుస్తోంది.

# బామ్మర్దికేమో అమృతం..! పేదలకు విషమా..!!

-మొదటిపేజీ తరువాయి

తల్లడిల్లిపోతున్నారు. అమ్మ లాంటి ఇల్లు వదిలి వేరే దిక్కు ఎలా పోతామంటూ గుండెలు బాదుకుంటున్నారు. ఆడబిడ్డకు కట్నంగా ఇచ్చే ఇల్లు కూలుస్తారేమో అని ఆత్మహత్య చేసుకున్న తల్లి ఒకవైపు, భార్య కడుపుతో ఉన్నా కనికరించరా అంటూ ఒంటిపై పెట్రోల్ పోసుకున్న భర్త మరోవైపు. బీఆర్ఎస్ హయాంలో రైతుల ప్రయోజనం కోసం 30వేల ఆయకట్టుకు నీళ్లు ఇచ్చే రిజర్వాయర్ నిర్మాణం విషయంలో రైతులను రెచ్చగొట్టి శవరాజకీయాలు చేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎక్కడ ఉన్నావ్. ఆనాడు అలా చేసి నేడు నీ అవసరానికి ఎంత నీచానికైనా తెగిస్తావని మరోమారు నిరూపించావు. మహా నగర ప్రజలారా మీరు అధైర్య పడొద్దు. ఇప్పుడు జరుగుతున్న విధ్వంసంతో తొందరపడి ప్రాణాలు బలితీసుకోవద్దు. న్యాయస్థానాలు ఉన్నాయి. మీకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుంది" అని ట్వీట్ చేశారు.

మూసీ మార్కింగ్ నిలిపివేత..

మరోవైపు ఏళ్ల తరబడి ఉంటున్న తమను ఒక్కసారిగా వెళ్లమనడంపై మూసీ ప్రాంతం ప్రజలు అధికారులను నిలదీశారు. వాగ్వాదాలు, ఘర్షణలకు దిగుతుండడంతో మూసీ నదీ గర్భం (రివర్ బెడ్)లో రెవెన్యూ అధికారులు మార్కింగ్‌ను తాత్కాలికంగా నిలిపి వేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాల మేరకు మార్కింగ్ నిలిపివేశారు. మరోవైపు శనివారం నిర్వాసితులతో అధికారులు చర్చలు జరిపారు. మూసీ పక్కన ఇబ్బందులు పడే కంటే.. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో ప్రశాంతంగా ఉండాలని స్థానికులకు సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇంటి విలువ రూ.30లక్షలకు పైగానే ఉంటుందని చెప్పారు. వీటి సమీపంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పిస్తామని, ఇందు కోసం క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌లను పంపిస్తున్నట్లు అధికారులు వారికి వివరించారు.

సానుకూలత వ్యక్తం చేసినవారిని వెంటనే తరలించారు. కాగా, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాలతో కలిసి హిమాయత్‌నగర్ మండలం వినాయక వీధి (రసూల్‌పూర), శంకర్‌నగర్‌లో స్థానికులతో మాట్లాడారు. 151కుటుంబాలను పిల్లి గుడిసెలు, జియాగూడకు తరలిస్తామన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో 55 కిలోమీటర్ల మేర మూసీ పరివాహకం ఉంది. నదీ గర్భంతోపాటు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో 12,184 అక్రమ కట్టడాలున్నట్లు గుర్తించారు. హైదరాబాద్ జిల్లాలో 1,595, మేడ్చల్‌లో 239, రంగారెడ్డిలో 332 నిర్మాణాలు నదీ గర్భంలో ఉన్నట్లు తేల్చారు. రెవెన్యూ అధికారులు గురు, శుక్రవారాల్లో హైదరాబాద్‌లో 1,485 నిర్మాణాలకు మార్కింగ్ చేశారు. జియాగూడ, నాంపల్లిలో 110 నివాసాలకు మార్కింగ్ చేయాల్సి ఉంది. అయితే ఈ పనులను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు.

బామ్మర్దికేమో అమృతం..! పేదలకు విషమా..!!

తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డిని ఢిల్లీలో ఉన్న బీజేపీ కూడా కాపాడడం కష్టమే.. ఆయన రాజీనామా చేయక తప్పదని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు. బామ్మర్దితో లీగల్ నోటీసు పంపితే.. నీ ఇల్లీగల్ దందాల గురించి మాట్లాడడం బంద్ చేస్తా అనుకుంటున్నావా..? అని కేటీఆర్ అడిగారు. బామ్మర్దికి అమృతం పంచి.. పేదలకు విషం ఇస్తుంటే చూస్తూ ఊరుకోమని తేల్చిచెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఆయన డిపార్ట్‌మెంట్‌లోనే ఆయన బామ్మర్ది శోద కంపెనీకి రూ. 1,137 కోట్ల టెండర్ కట్టబెట్టింది ముమ్మాటికీ నిజం. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్స్ 7, 11, 13ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉల్లంఘించిన మాట నిజం. శోద అనే కంపెనీ గత రెండు సంవత్సారాలుగా రెండు కోట్ల రూపాయాలు మాత్రమే లాభం ఆర్జించిన ఒక చిన్న కంపెనీ అని కేటీఆర్ గుర్తు చేశారు. ఢిల్లీలో ఉన్న నీ బీజేపీ దోస్తులు కూడా నిన్ను కాపాడడం కష్టమే.. ఈ దేశంలో న్యాయవ్యవస్థ బలంగా, నిజాయితీగా ఉన్నది. ఆదర్శ్ కుంభకోణంలో అశోక్ చవాన్ లాగా, నువ్వు దొరికావు.. రాజీనామా తప్పదు అని కేటీఆర్ పేర్కొన్నారు.

## ప్రాణం పోయినా ప్రజలకు అన్యాయం జరగనివ్వం

## : ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

**సూర్యాపేట :** ప్రజల జీవితాలతో అడుకుంటామంటే చూస్తూ ఊరుకోం. ప్రజల పక్షాన పోరాడేది బీఆర్ఎస్ మాత్రమేనని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ తరహాలో సూర్యాపేట పట్టణంలో కూల్చివేతలు జరుగుతున్న నేపథ్యంలో బాధితులు ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ అభివృద్ధి చేస్తే.. కాంగ్రెస్ పార్టీ అరాచకాలు చేస్తున్నదని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రజలకు అండగా ఉంటే.. రేవంత్ రెడ్డి వారి జీవితాలతో అడుకుంటున్నాడని విమర్శిం చారు. కేసీఆర్ అభివృద్ధి, నిర్మాణాలు చేపడితే.. కాంగ్రెస్ కూల్చివేతలు చేపడుతున్నదని ఎద్దేవా చేశారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరిచిన కాంగ్రెస్ పార్టీ వారి ఆగడాలను చూస్తుంటే ప్రజల్లో తిరుగుబాటు వచ్చేలా ఉందన్నారు. ప్రజలను కన్నీళ్లు పెట్టించడం సమాజానికి మంచిది కాదు. ప్రాణం పోయినా ప్రజలకు అన్యాయం జరగనివ్వమని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా తన తీరు మార్చుకోవాలన్నారు. లేదంటే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## మూసీ నిర్వాసితులకు న్యాయం చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

మారుస్తామని అన్నారు. పీపీపీ కింద మూసీ ప్రాజెక్ట్ చేపడతామని ప్రకటించారు. మూసీలోకి గోదావరి నీళ్లు తీసుకువస్తామని అన్నారు. మూసీపై లింక్ రోడ్లు నిర్మిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. మూసీ ప్రక్షాళనపై గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లుగా ఏం చేసింది? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు మొసలికన్నీరు కారుస్తున్నారని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. మల్లన్న సాగర్ నిర్వాసితులకు బీఆర్ఎస్ ఏం చేసింది అని శ్రీధర్‌బాబు ప్రశ్నించారు. గతంలో తాము మల్లన్నసాగర్ దగ్గరకు వెళ్తే అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. పోలీసులతో తమను అరెస్టు చేశారని గుర్తుచేశారు. ఇప్పుడు తాము బీఆర్ఎస్ నేతలను అడ్డుకున్నామా అని మంత్రి శ్రీధర్‌బాబు నిలదీశారు. కొంతమంది అవకాశవాదులు కాంగ్రెస్ నేతలను రెచ్చగొట్టే పనిలో ఉన్నారని మంత్రి శ్రీధర్‌బాబు మండిపడ్డారు. ఎఫ్‌టీఎల్ పరిధిని దాచిపెట్టి విక్రయాలు చేసిన బిల్డర్లపై చర్యలు తీసుకుం టామని శ్రీధర్‌బాబు హెచ్చరించారు. మూసీని పరిరక్షించుకోవాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని.. అందుకోసం చర్యలు తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు.

## పూర్వా విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని వివేకనంద విద్యాలయం 1998 -99 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అచ్చంపేట పట్టణ కేంద్రంలోని బికే ప్యాలెస్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా పూర్వ విద్యార్థులు జరుపుకున్నారు. 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఆ్జా సమ్మేళనంలో భాగంగా ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి ఆటపాటలతో ఉషా రేకెత్తిస్తూ, అదే క్రమంలో పాత జ్ఞాపకాలను కలిసి నెమర వేసుకున్నారు. అనంతరం ఒకరినొకరు పలకరించుకుంటూ ఏ స్థాయిలో ఉన్నారు తెలుసుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర రెడ్డి ,అశోక్ రెడ్డి, పాండు సురేష్ ,శ్రీను ,వెంకటమ్మ ,పూర్వ విద్యార్థులు వెంకట్ ,రాజేష్, పాండు, ఉమా, శిరీష, తదితరులు పాల్గొన్నారు

## నేడు ఎల్మకన్న సహకార సంఘం సర్వసభ్య సమావేశం

-హాజరుకానున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



తాండూర్ సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి:-

తాండూర్ మండలం ఎల్మకన్న ప్రాథమిక సహకార సంఘం సర్వసభ్య సమావేశం సోమవారం రోజు తాండూర్ పట్టణంలోని సల్లా గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు ఉంటుందని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ద్వారా ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ (పిఎసిఎస్) ఎల్మకన్న సహకార సంఘం, అలాగే యాలాల కోపరేటివ్ సొసైటీ సర్వసభ్య సమావేశం ఉంటుందని చెప్పారు.ఇట్టి సమావేశానికి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. తదుపరి యాలాల మండల కేంద్రంలోని వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం నూతన భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభిస్తారని చెప్పారు. ఈ సమావేశానికి ఆయా సంఘాల పరిధిలో గల డైరెక్టర్లు రైతులు ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

## జర్నలిస్టులకు ఇండ్లు ఇండ్ల స్థలాలను కేటాయించాలి

-కార్పొరేట్ ఆసుపత్రిలో చెల్లుబాటు అయ్యే విధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలి.

-టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలూరి శ్రీను

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

జిల్లాలోని అచ్చంపేట, కల్వకుర్తి ,కొల్లాపూర్, నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలో వివిధ మండలాలలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్లు , ఇండ్ల స్థలాలను కేటాయించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నాగర్కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలూరి శ్రీను డిమాండ్ చేశారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జాతీయ మహాసభలు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మధర పట్టణంలో జరుగుతున్న జాతీయ సమావేశాలలో పాల్గొని జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను జాతీయ అధ్యక్షులు త్రివిక్రమ్ రావు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగావారు మాట్లాడారు. గత 20, 30.ఏళ్లుగా జర్నలిస్టు వృత్తిలో ఉంటూ జీవితాలను సమాజం కోసం అంకితం చేశారన్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి, పాలకులు మారుతున్నారు కానీజర్నలిస్ట్ లకు సొంత ఇల్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. కిరాయి ఇండ్లలో ఉంటూ అద్దె చెల్లించలేక నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాలుకేటాయించాలంటూగత ప్రభుత్వంహామీ ఇచ్చింది. 10 ఏళ్లు అధికారంలో ఉన్నప్పటికీ జర్నలిస్టుల గురించిపట్టించుకున్న పాపాన పోలేదని కాలూరి శీను ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టుల జీవనస్థితిగతులను అర్థం చేసుకొని వెంటనే స్పందించి జర్నలిస్ట్ లకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రమాదాలలో అనారోగ్యం బారిన పడి చనిపోయిన జర్నలిస్టు కుటుంబాలకు మీడియా అకాడమీ నుంచి పది లక్షల ఆర్థిక సాయం అందజేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ ఆసుపత్రిలో చెల్లుబాటు అయ్యే విధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. నాగర్ కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి ,అచ్చంపేట ఎమ్మెల్యేలు నియోజకవర్గం కేంద్రంలో ఇళ్లస్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలు స్పందించకపోతే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రాలలో రిలే దీక్షలు నిర్వహిస్తామని యూనియన్ ప్రతినిధులు హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్రఉపాధ్యక్షులు బండి విజయకుమార్, జాతీయ కౌన్సిల్ సభ్యులు దుమార్ల భాస్కర్ , సీనియర్ జర్నలిస్ట్ బాలకృష్ణ, లక్ష్మణ్ రాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి గ్రామస్తులు తోటి స్నేహితుల ఆర్థిక సహాయం

-స్నేహమంటే ఇదే

నవాబుపేట్ సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)

అక్నాపూర్ గ్రామానికి చెందిన బేగరి రాఘవులు పెయింటింగ్ వేస్తూ శుక్రవారం అకాల మరణం చెందడంతో అదే గ్రామానికి చెందిన స్నేహితులు ఊహించని రీతిగా జరిగిన ఈ ప్రమాదానికి తమ వంతు ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందించారు. శుక్రవారం రాఘవులు మరణించిన విషయాన్ని తెలుసుకున్న 2004- 2005 పదవ తరగతి మిత్రులు తమ వంతు కుటుంబానికి అండగా నిలవాలని 10800 రూపాయలు నగదు ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా పలువురు స్నేహితులు మాట్లాడుతూ ఈ లోకంలో స్నేహానికి మించిన బంధం మరొకటి లేదని అన్నారు. మరణం అనేది సహజం కాబట్టి ఊహించని రీతిగా జరిగిన ఈ ప్రమాదానికి చిరకాల స్నేహితుడు కాబట్టి మా వంతు సహాయంగా కుటుంబానికి నేడు అండగా నిలబడమన్నారు. అందరితో మమేకమై కలిసి ఉండే మిత్రుడు నేడు మా మధ్యలో లేకపోవడం ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అతను భౌతికంగా లేకపోయినా మా పట్ల అతను చూపిన ప్రేమ స్నేహభావం ఈ అభిమానం ఎప్పటికీ చెరిగిపోవున్నారు. రాఘవులు కుటుంబానికి మా వంతు సహాయముగా ఎల్లవేళలా అండగా ఉంటామని పేర్కొన్నారు. అక్నాపూర్ గ్రామానికి చెందిన నాయకులతో పాటు గ్రామస్తులు మేము సైతం అంటూ చెందాలు పోగుచేసి ఆ కుటుంబానికి 23,720 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి రాఘవులు కుటుంబం నర్సింలు,సురేష్, శ్రీకాంత్, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు గ్రామస్తులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.



## సహకార సంఘం మహాజనసభ

కొడంగల్ సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి న్యూస్:

కొడంగల్ మండల కేంద్రంలో వ్యవసాయ సహకార పరపతి సంఘం మహాజన సభ ఆదివారం పిఎస్ సిఎస్ చైర్మన్ కటకం శివకుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ సహకార పరపతి జమ ఖర్చులను సంఘ కార్యవర్గ సభ్యులు అనుమతించడం జరిగిందన్నారు. సహకార సంఘ కార్యాలయ ఆవరణ యందు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణములు ఇవ్వాలని, అసైన్డ్ భూములకు రుణాలు ఇచ్చేందుకు ఎండిసిసిబి అధ్యక్షులకు, సీఈవో లకు కోరాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యవర్గ సభ్యులు కొల్లూరు నారాయణ. నర్సా నాయక్. ముదేలి రాఘవేందర్ రెడ్డి. చిదిరి వినోద్ కుమార్. దత్తు రెడ్డి. బుగ్గప్ప. పకీరప్ప .మాల రామప్ప. గొల్ల ఎల్లమ్మ. మాల సాయమ్మ సంఘ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



# చెక్కులు వచ్చిన పంపిణీ చేయకపోవడంలో అంతర్యం ఏమిటి



-పోతంశెట్టిపల్లి కమాన్ రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే
-ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

కౌల్దారం (ప్రజాజ్యోతి )

కళ్యాణ లక్ష్మి చెక్కులు మంజూరై నెలలు గడుస్తున్నా లబ్ధిదారులకు పంపిణీ చేయడంలో అంతర్యం ఏమిటని నర్సాపూర్ శాసన సభ్యురాలు వాకిట సునీత లక్ష్మారెడ్డి ప్రశ్నించారు. ఆదివారం నాడు మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. పోతంశెట్టిపల్లి చౌరస్తా కమాన్ వద్ద మెదక్ సంగారెడ్డి ప్రధాన రహదారి గుంతలు పడి నీటితో నిండి ఉండడంతో వెళ్లే వాహనదారులు ఇబ్బందులు గురవుతు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాన్ని సందర్శించిన ఎమ్మెల్యే ఆర్ అండ్ బి శాఖ ఈఈ తో ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడి త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.అలాగే రంగంపేటలో పాడెపు నారాయణ కుమారుడు



నిఖిల్ దశదినకర్మకు హాజరై చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. నారాయణ దంపతులను కుటుంబ సభ్యులను ఓదార్చి అధైర్య పడద్దని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ కుమార్, ఏడుపాయల మాజీ డైరెక్టర్ కొమ్ముల యాద గౌడ్, బాగా రెడ్డి, నాయకులు ముత్యం గారి సంతోష్,సత్యం గౌడ్, మాజీ సర్పంచులు నెల్లి కిష్టయ్య, యాదగిరి, మాజీ కో ఆప్షన్ మెంబర్ ఆజాం, సాయిని రాజేష్, సిద్ది రాములు, సోమ నర్సింలు, పులబోయిన మల్లేష్,తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



కౌల్దారం (ప్రజాజ్యోతి )

ఇటీవలే అనారోగ్యం బారిన పడి మృతి చెందిన కుటుంబాలను ఆదివారం నాడు నర్సాపూర్ శాసనసభ్యులు సొంత లక్ష్మారెడ్డి పరామర్శించారు. మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామంలో అనారోగ్యంతో ధోడ్లే ఆనంతప్ప కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటారని ధైర్యం చెప్పారు.అనంతరం అదే గ్రామంలో ఇటీవలే మరణించిన బుమమ్మ మరియు బుజంగం ల కుటుంబాలను పరామర్శించారు. అధైర్య పడద్దని భరోసా ఇచ్చారు. ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ కుమార్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,నాయకులు ముత్యం గారి సంతోష్, ఆంజనేయులు, రవీందర్, సోమ నర్సింలు తదితరులు ఉన్నారు.

## ఆర్థికసాయం..అందజేత



పాపన్నపేట,సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి):

మండల పరిధిలోని కుర్తివాడ గ్రామానికి చెందిన భారాస కార్యకర్త మధునాలా నాగరాజు ఆదివారం ఉదయం మరణించారు.ఈవిషయం తెలుసుకున్న భారాస మెదక్ జిల్లా పార్టీ ఇంచార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.స్పందించి కార్యకర్తలచే రూ.5,000 ఆర్థిక సహాయం ఆదివారం వారి కుటుంబానికి అందజేశారు.ఇందులో భాగంగా భారాస మండల యూత్ ప్రెసిడెంట్ కొత్తూరి శ్రీనివాస్,మాజీ ఉపసర్పంచ్ పోతాగౌడ్,వడ్ల మధుసుదన్ చారీ,సిద్దిరాంరెడ్డి,బాల్ రెడ్డి,మన్నెవెంకటేశం,గంగారాం,సంతోష్,శ్రీనివాస్,ప్రభుకుమార్,గోపాల్ తదితరులు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

పాపన్నపేట,సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి):

పాపన్నపేట మండల పరిధిలోని కుర్తివాడ గ్రామంలో ఆదివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.గ్రామానికి చెందిన కాదూరి విఠల్ శిరీష కు రూ.45,000, పుట్నాల శ్రీనివాస్ రూ.16,000, నసీమా బేగం రూ.14,000 కుర్తివాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెక్కులను వారి గ్రామంలో అందజేశారు.ఇందులో భాగంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏగౌండ,ఉపాధ్యక్షుడు నరేష్,నాయకులు నాగరాజు,శ్రీధర్,రాజేందర్,సంజీవరెడ్డి తదితరులు ఉన్నారు.



## కోట్ పల్లి ప్రాజెక్ట్ కు పర్యాటకుల తాకిడి



ధారూర్ సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)

ఆదివారం సెలవు దినం కావడంతో మండల పరిధిలోని కోట్ పల్లి ప్రాజెక్ట్ కు వివిధ ప్రాంతాల నుండి పర్యాటకులు పెద్ద ఎత్తున వచ్చి ప్రకృతి అందాలను వీక్షిస్తూ ప్రాజెక్ట్ లో కయా కింగ్ వారు ఏర్పాటు చేసిన బోటింగ్ చేస్తూ ఎంజాయ్ చేశారు.మరి కొంతమంది పర్యాటకులు కుటుంబ సభ్యులతో కలిసి వనభోజనాలు చేస్తూ ఎంజాయ్ చేశారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన మజీద్ కమిటీ సభ్యులు



కొడంగల్ సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి న్యూస్

మైనార్టీ నాయకులు, మాజీ ఉప సర్పంచ్ ఎస్ఎం.గౌసన్ ఆధ్వర్యంలో నాతే షరీఫ్ అనే అంశంపై కొడంగల్ పట్టణంలోని మక్కా మసీదులో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మజీద్ కమిటీ సభ్యులు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో హాఫిజ్ అబ్దుల్ రషీద్, కరీం, షేక్ ఆదిల్, మక్సూద్, ఆసిఫ్ ఖాన్, వాహెద్, అబ్దుల్ రహీం, సయ్యద్ మునీర్, అజీమ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

కొడంగల్ సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి న్యూస్ :



గుండ్లకుంటకు చెందిన మాలల ఉప్పప్ప(48) శనివారం రాత్రి ఎవరికి తెలియకుండా హస్నాబాద్ చెరువుకు రహస్యంగా చేపలు పట్టడానికి వెళ్లాడు. చేపలు పట్టే క్రమంలో ఆకస్మాత్తుగా చెరువు లో మునిగి ప్రమాదవశత్తు మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి ఆదేశానుసారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ శివ రాములు గౌడ్ తెలిపారు.

## టీడీపీ బీజేపీ డైరెక్షన్లో పనిచేస్తున్న రేవంత్ రెడ్డి



**చిన్నకోదూర్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్.డి.ఏ కూటమిలో విలీనం కావడానికి రేవంత్ రెడ్డి ఉవ్విళూరుతున్నాడని . ఈ సందర్భంగా మాజీ వైస్ యంపిపి కీసరి పాపయ్య, బిఆర్ఎస్ నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్. ఆదివారం కీసరి పాపయ్య, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, రెడ్డి యదగిరీలు విలేకరుల సమావేశంలో మాట్లాడుతు ఇచ్చిన హామీలను ఎగనామం పెట్టడానికే రేవంత్ రెడ్డి హైడ్రా ఆటలాడుతున్నాడని మూసీ బాధితురాలు బుచ్చమ్మఆత్మహత్య చేసుకొనిచనిపోతేఆమెమృతదేహాన్ని చూడడానికి గాంధీ హాస్పిటల్ కు పోయిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు, సబితరెడ్డిను హాస్పిటల్లోకి పోకుండా పోలీసులు అడ్డుపడడంరేవంత్ రెడ్డికుట్ర. మాటి మాటికి బిఆర్ఎస్ ను హరీష్ రావు ను రేవంత్ రెడ్డి విమర్శించడం చూస్తుంటే ప్రజల్లో బిఆర్ఎస్ పార్టీని పలుచన చేసి కాంగ్రేస్ ను ఖతం చేసి చంద్రబాబుఆధ్వర్యంలో బిజెపి పార్టీతో జత కట్టాలని రేవంత్ రెడ్డిచూస్తున్నాడుబిఆర్ఎస్ పార్టీ ప్రజా తెలంగాణ పోరాటం నుండి పుట్టిందని బిఆర్ఎస్ పార్టీని గాని కేసీఆర్, హరీష్ రావును ప్రజల గుండెల నుండి చేరపలేరని దారి వెంట పోతుంట్టే కాలుకు ముళ్ళు గుచ్చుకున్నట్లు మంచ్చి కలలో చెడు కళ వచ్చినట్లు తెలంగాణ ప్రజలను మోసం చేసి రేవంత్ రెడ్డి గద్దెనెక్యారని అన్నారు. ఈకార్యక్రమంలో యూత్ నాయకులు పడిగె ప్రశాంత్, గుజ్జ రాజు, రావుల రాజు, పడిగె లింగంలు తదితరులు పాల్గొన్నారు.

## నీలకంఠ సమాజం నూతన కార్యవర్గాన్ని త్వరలో ఎన్నుకుంటాం



**సిద్దిపేట టౌను ప్రజాజ్యోతి:**

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని నీలకంఠ సమాజ భవనంలో తెలంగాణ నీలకంఠ సమాజం కార్యవర్గ సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు కడవెరుగు నరసింహులు, సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో నీలకంఠ సమాజానికి మూడు ఎకరాల స్థలం కేటాయించాలి అని ప్రభుత్వాన్ని కోరారు. త్వరలోనే నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటామన్నారు. కార్యవర్గ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమాజ కార్యవర్గ సభ్యులే కాకుండా బయటి రాష్ట్రాల్లో ఉన్నవారు కూడా రావడం అభినందించదగిన విషయం అన్నారు.. ఈ కార్యక్రమంలో నీలకంఠ సమాజం సభ్యులు లక్ష్మీరాజ్యం, యోగేశ్వర్, జనార్ధన్, సతీష్, రాజు పలువురు పాల్గొన్నారు.

# పిఆర్టియు సంఘానికి ఎస్జిటి ఉపాధ్యాయులు పట్టుకొమ్మలు







**-ఎస్జీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా**
**-ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి**
**-జిల్లా అధ్యక్షులు గా సుంకరి కృష్ణ**
**-ప్రధాన కార్యదర్శి గా సామ్యా నాయక్ ఎన్నిక**

**మెదక్ (ప్రజాజ్యోతి )**

పిఆర్టియు సంఘానికి ఉపాధ్యాయులు పట్టుకొమ్మలని ఉపాధ్యాయ ఎమ్మెల్సి కూర రఘోత్తం రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ హాల్లో జరిగిన మెదక్ జిల్లా పిఆర్టియు సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రాఘోత్తం రెడ్డి హాజరై మాట్లాడుతూ..

ఎస్జీటీల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పిఆర్ టియు సంఘానికి పట్టుకొమ్మలైన ఎస్జిటి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పిఆర్టియు ఎప్పుడు ముందుంటుందని శాసనమండలి సభ్యులు కూర రఘోత్తం రెడ్డి తెలిపారు. అర్హత గల ఎస్జిటిలకు పిఎస్ హెచ్ఎం, స్కూల్ అసిస్టెంట్ తెలుగు హిందీ మరియు పిడిలుగా ప్రమోషన్లు ఇప్పించుటకు పిఆర్టియు కృషి చేస్తుందని తెలిపారు. బిఈడి అర్హత కలిగిన ఎస్జిటి సోదరులకు కూడా మిగిలిపోయిన 5400 టి.ఎస్. హెచ్ఎం పోస్టుల్లో భర్తీ అయ్యే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పిస్తామని తెలిపారు. రాబోయే పిఆర్సి లో ఎస్జిటిలకు స్కూల్ అసిస్టెంట్ల మధ్య అంతరాన్ని తగ్గించే విధంగా ఉండబోతుందని తెలియజేశారు. అన్ని సబ్జెక్ట్ స్కూల్ అసిస్టెంట్ గా ప్రమోషన్ పొందిన వారందరూ ఎస్జీటీ ఉపాధ్యాయులేనని ఆ విషయాన్ని ఎస్జీటీ సోదరులు గుర్తుంచుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మణ్ మాట్లాడుతూ 317 ఉపాధ్యాయుల సమస్యకు త్వరలో పరిష్కారం కానున్నదని, మరియు ఉద్యోగ ఉపాధ్యాయుల హెల్త్ కార్డు విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ప్రయత్నం చేస్తుందన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల సర్వీసు సాధించి ప్రభుత్వ డైట్ కళాశాలలో ఖాళీలను భర్తీ చేయడం మరియు డిప్యూటీ ఈ వో పోస్టులు భర్తీ చేయడానికి కృషి చేస్తుందని మరియు ప్రతి పాఠశాలకు ఒక స్కావెంజర్లు నియమించే ప్రక్రియ ప్రభుత్వం చొరవ చూపడంలో వారు హర్షం వ్యక్తం చేశారు. అలాగే జీవో నెంబర్ 25 ను సవరించి ఉపాధ్యాయులకు కలుగుతున్న నష్టాన్ని నివారించాలని విద్యాశాఖ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కమలాకర్ రావు మాట్లాడుతూ, ఎన్నో ఎన్నో జీ వో లను సాధించిన పిఆర్ టియు టి ఎస్ సంఘమని, సభ్యత్వంలో ,మెదక్ జిల్లా మంచి స్థానంలో ఉందని రాష్ట్రంలోనే పిఆర్టియు మెదక్ జిల్లా శాఖ పనితీరు చెప్పుకోదగ్గదని ఆయన అన్నారు. అనంతరం మెదక్ జిల్లా పి ఆర్ టి యు టి ఎస్ ఎన్నికలు జరగగా జిల్లా అధ్యక్షుడిగా సుంకరి కృష్ణ 22 ఓట్లతో గెలుపొందారు. అలాగే జిల్లా పిఆర్టియు ప్రధాన కార్యదర్శిగా. యం సామ్యా నాయక్ విజయం సాధించారు.

# విద్యార్థుల సమస్యలపై ఎమ్మెల్యే తక్షణ స్పందన



**-హైమాస్ట్ లైట్లు, సింటెక్స్ ట్యాంకులు, ప్యాన్లు, ట్యూబుల ఏర్పాటు**

**నారాయణఖేడ్:**

నారాయణఖేడ్ పట్టణ శివారులోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర బీసీ గురుకులాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేయగా పలు సమస్యలు బయల్పడ్డాయి. విద్యార్థులు తాము ఎదుర్కొంటున్న ఆయా సమస్యలు వివరించడంతోపాటు, ఎమ్మెల్యే సైతం కొన్ని సమస్యలను గుర్తించి పరిష్కారానికి తక్షణం స్పందించారు. గురుకులం గ్రౌండ్లో హైమాస్ట్లట్లు లేకపోవడంతో రాత్రి వేళ చీకటివల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, విషకీటకాలు వచ్చే ప్రమాదం ఉందని తెలపడంతో రాత్రికి రాత్రి హైమాస్ట్ లైట్లను ఫిటింగ్ చేయించారు. డైనింగ్ హాల్లో అత్యవసరంగా 4 ఫ్యాన్లు, 8 ట్యూబులను ఏర్పాటు చేయించారు. చెడిపోయిన 80 ఫ్యాన్లను, ట్యూబులను అతి త్వరలో మరమ్మతులు చేయించి ఫిటింగ్ చేయించేలా మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్కు ఆదేశించారు. విద్యార్థులు కనీస అవసరాలకు నీటిని వాడుకొనేందుకు ఇబ్బందులు పడుతుండడంతో 2వేల లీటర్ల సామర్థ్యం గల రెండు సింటెక్స్ ట్యాంకులను ఏర్పాటు చేయించారు. చెడిపోయి వృధాగా పడేసిన ఆర్వో వాటర్ ప్లాంటును అతి త్వరలో మరమ్మతులు పూర్తి చేయించి దసరా సెలవులు పూర్తయి విద్యార్థులు వచ్చేలోపు అందుబాటులో తీసుకు వచ్చేలా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే వివరించారు. సమస్యలను స్వయంగా పరిశీలించి తక్షణం స్పందించి పరిష్కరించడం పట్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ పనులను మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమేష్ చౌహాన్, కౌన్సిలర్లు పర్యవేక్షించి పూర్తి చేయించారు.



29 ఎన్ఆర్కె 03ః నారాయణఖేడ్: ఫిటింగ్ చేసిన హైమాస్ట్ లైట్లు

# లైంగిక దాడికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

**-జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**చేర్యాల ప్రజాజ్యోతి:**

సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం గురువన్న పేట గ్రామంలో ఏడో తరగతి బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డ నిందితుడిని కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరారు. ఘటనను తీవ్రంగా ఖండిస్తూనన్నారు. వారి కుటుంబం మనో ధైర్యంగా ఉండాలని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానన్నారు

# హిపో్ప క్యాంపస్ లో బతుకమ్మ సంబరాలు..!



**నందిగామ, సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి):**

బతుకమ్మ నవరాత్రి ఉత్సవాలను నందిగామ మండలం రంగాపూర్ గ్రామ శివారులో ఉన్న హిప్పో క్యాంపస్ లో ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. బతుకమ్మలను పేర్చి ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రకృతి ద్వారా వచ్చే పూలను మహిళలు అత్యంత పవిత్రంగా పూజించి బతుకమ్మ ఆశీస్సులను పొందుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ లు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్ర గుడి నిర్మాణానికి దాతల సహకారం



**చేవెళ్ల సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి):**

వీరభద్ర స్వామి గుడి నిర్మాణానికి దాతల సహకారం మరువలేనిదని గ్రామ మాజీ సర్పంచ్ దవాల్గరి గోపాల్ రెడ్డి అన్నారు.చేవెళ్ల మండలం పామేన గ్రామంలో వీరభద్ర స్వామి గుడి నిర్మాణానికి పామెన గ్రామస్తులు దావాల్గరి శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి కృష్ణారెడ్డి 100 సంచుల సిమెంటును గుడి నిర్మాణానికి అందించారు. అలాగే దేవుని ఎర్రవల్లి గ్రామానికి చెందిన సామ రంగారెడ్డి 50 సంచుల సిమెంట్ ను అందించారు. గుడి నిర్మాణంలో భాగస్వాములు కావడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. వీరభద్ర స్వామి గుడి నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని గోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. సిమెంట్ సంచులు అందజేసిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ చారి, ఎర్ర గోపాల్, కొయ్యాడ రాములు, కంకంటి యాదయ్య, సత్య శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక పట్టణ అధ్యక్షుడు వంశీకృష్ణ గౌడ్ ను స్టేజ్ పై నుండి కిందికి తోయడం సరైనది కాదు

**-గౌడ సంఘం మోకు దెబ్బ జిల్లా మాజీ అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి అందిపూర్ రాజు గౌడ్**

**రాయపోల్ సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి**

ప్రజలు ఓట్లతో ఎన్నికైన ప్రజా ప్రతినిధులను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తే సహించే ప్రసక్తి లేదని మోకు దెబ్బ గౌడ సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు. రాష్ట్ర అధికార ప్రతినిధి అందిపూర్ రాజు గౌడ్ విమర్శించారు. దుబ్బాకలో జరిగిన ప్రోటోకాల్ విస్మరణ పై శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఈ ప్రభుత్వం ఉన్న కచ్చితంగా వారికి ప్రోటోకాల్ అధికారులు. అధికార పార్టీ ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాల్సిందేనని వారు స్పష్టం చేశారు. అధికారం ఉందని ఇష్టం వచ్చినట్లు చేస్తే ప్రజల స్వేచ్ఛను హరించి వేసినట్లు అవుతుందని పేర్కొన్నారు. అధికారులు పోలీసులు సైతం కాంగ్రెస్ నాయకులకు టిఆర్ఎస్ నాయకులపై జులుం ప్రదర్శించారని పట్టణ అధ్యక్షులు పల్లె వంశీకృష్ణ గౌడ్ ను స్టేజి మీద నుండి తోసేసారని గౌడ సంఘం మోకు దెబ్బ మాజీ అధ్యక్షులు అందిపూర్ రాజు గౌడ్ తీవ్రంగా ఖండించారు శాంతియుతంగా దుబ్బాక నియోజకవర్గం లో అధికారులు ఫోటో కాల్ ఉల్లంఘన మూలంగా ఉద్రిక్తలకు కర్రమవుతుందన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కొంతమంది అధికారులు కొమ్ముకాస్తున్నారని వారు పద్ధతి మార్చుకోవాలన్నారు దుబ్బాక పట్టణ కాంగ్రెస్ పార్టీ సభలు సమావేశాలు ఉంటే ఏర్పాటు చేసుకొని ఎవరినైనా పిలుచుకోవచ్చు అని పేర్కొన్నారు. కవింపు



రెచ్చగొట్టి ఫోటో కాల్ ఇవ్వాలని ముందుకు తీసుకురావడం సిగ్గుచేటు అన్నారు. ఓడుతూ గెలిచిన అభ్యర్థులను కాదని. ఓటుతో ఓడిపోయిన అభ్యర్థిని స్టేజి మీదకి పిలిచి ఇతరులను అవమానించిన కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదు అన్నారు ఇప్పటికైనా దుబ్బాక నియోజకవర్గం లో అధికారులు నాయకులు ఖచ్చితంగా ప్రోటోకాల్ పాటించాలని లేనిపక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి ఉంటుందని మోకు దెబ్బ జిల్లా మాజీ అధ్యక్షులు అధికార ప్రతినిధి హమీదిపూర్ రాజు గౌడ్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మోగుదెబ్బ నాయకులు మాదాస్ నవీన్ గౌడ్ బాల్రాజ్ గౌడ్ స్వామి గౌడ్ మురళి గౌడ్ యాదగిరి గౌడ్ నరసింహులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై యువకుడు అత్యాచారం





**-సిద్ధిపేట జిల్లా గురువన్నపేట గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత**

**-నిందితున్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**సిద్దిపేట(కొమురవెల్లి)ప్రజాజ్యోతి :**

సిద్దిపేట జిల్లాలో దారుణం జరిగింది.కొమురవెల్లి మండలం గురువన్నపేట గ్రామం లో ఏడో తరగతి చదువుతున్న బాలికపై ఇంటి పక్కనే ఉండే ఓ యువకుడు శుక్రవారం లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలికకు కడుపునొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తీసుకెళ్లగా ఈ దారుణం వెలుగుచూసింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో రెండు రోజుల క్రితం గ్రామానికి చెందిన ఏడవ తరగతి చదువుతున్న 9 సంవత్సరాల మైనర్ బాలికపై 22ఏళ్ళ యువకుడు అత్యాచారం.చేశాడు బాలిక పక్క ఇంట్లో ఉన్న యువకుడు బాలిక ఇంట్లో ఒంటరిగా పనిచేస్తుండగా ఇంట్లోకి చొరబడి బలవంతంగా అమ్మాయిపై యువకుడుఅత్యాచారం చేశాడు. దీంతో బాలిక కుటుంబ సభ్యులు కోపంతో నిందితుని ఇంటిని పెట్రోల్ పోసి తగలపెట్టారు. అంతేకాకుండా అక్కడే వున్న కారు, జేసీబీని ధ్వంసం చేశారు. గ్రామస్తుల దాడిలో పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆందోళన కారులు చెదరగొట్టా పోలీసులు ఆ యువకుడిని అదుపులోకి తీసుకొని ఫోక్స్ కేసు నమోదు చేశారు..సిద్దిపేట జిల్లా కమిషనర్ ఆదేశాల మేరకు హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్ ఆధ్వర్యంలో చేర్యాల శ్రీనివాస్ కొమురవెల్లి ఎస్సై ఎల్ రాజు గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చేర్యాల ప్రజాజ్యోతి :**



చేర్యాల మండలంలోని ముస్త్యాల గ్రామంలోని జడ్పీఎచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 1991-92 లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. 32 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం విద్య బుద్దులు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులను పూర్వవిద్యార్థులు ఘనంగా సన్మానించారు.

# భగత్ సింగ్ జయంతి వేడుకలో పాల్గొన్న సిపిఐ రామకృష్ణ

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):**
భగత్ సింగ్ 117 జయంతి వేడుకల్లో పాల్గొన్న సీపీఐ రామకృష్ణ. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ...12 సంవత్సరాల వయసులోనే దేశ స్వతంత్ర కోసం ఆలోచించినటువంటి మహా నీయుడు బ్రిటిష్ వాళ్లను గడగడలాడించిన దీరుడు భారతదేశానికి స్వాతంత్రమే నా ధ్యేయమని. తన ప్రాణాలు సైతం లెక్క చేయకుండా బ్రిటిష్ పార్లమెంటుపై పొగ బాంబు విసిరిన గొప్ప స్వాతంత్ర ఉద్యమకారుడు బ్రిటిష్ జైల్లో. స్వాతంత్ర ఉద్యమకారులను అణచివేసే ధోరణిలో తిండి లేకుండా నరకయాతన చూపిస్తున్న బ్రిటిష్ వాళ్లకు వ్యతిరేకంగా114 రోజులు జైల్లో ఉద్యమాన్ని నడిపి. జై ఖైదీలకు. న్యాయం చేసినటువంటి వీరుడు.గొప్ప వీరుని బాటలో యువత నడుచుకోవాలని ఎలాంటి చెడు అలవాట్లకు అట్రాక్టివ్ కాకుండా. భగత్ సింగ్ ఆశయ సాధనలో యువత ముందుండాలని అన్నారు.ఈ కార్యక్రమం ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి కే శివకుమార్ అధ్యక్షతన జరిగింది... ఈ కార్యక్రమంలో.. కే వెంకటస్వామి దళిత హక్కుల పోరాట సంఘం జిల్లా కార్యదర్శి.. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు కే సుధాకర్. రామస్వామి.మండల



అధ్యక్షులు జె శ్రీనివాస్. మండలం దళిత హక్కుల పోరాట సంఘం కార్యదర్శి ఎస్ కొండలయ్య ఏఐఎస్ఎఫ్. మండల కార్యదర్శి అధ్యక్షులు టీ నితీష్. తేజ. ఇజ్జత్ నగర్ కార్యదర్శి ఎం వెంకటేష్ ఏం అశోక్. జై తిరుపతి. తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి గొప్ప మనసు ఉంటే చాలు

**-కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్...**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి) :**
సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి గొప్ప ధనవంతులే అయ్యుండనవసరం లేదని గొప్ప సేవా మనసు ఉంటే చాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బడి రమేష్ అన్నారు. శ్రీనివాస్ గౌర ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం బేగంపేట ప్రకాష్ నగర్ కమ్యూనిటీ హాల్ లో ఫ్రీ ఆక్యుపంచర్ వెల్నెస్ క్యాంపు నిర్వహించారు. ఇందులో రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమం చేశారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన రమేష్ మాట్లాడుతూ




తనకున్న దాంట్లో కొంతైనా సమాజ సేవకు వినియోగిస్తున్న శ్రీనివాస్ అభినందనీయులు అన్నారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ చదివే సమయంలో రమేష్ క్లాస్మేట్స్ ఆయనకు షీల్డ్ అందజేసి శాలువాతో పూలమాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, నర్సింగ్ రావు, అరుణ్ ,పర్వేజ్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# ఫస్ట్ కేర్ ఫార్మసీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**-ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలి...**
**- ఫస్ట్ కేర్ ఫార్మసీ మేనేజర్ శేఖర్..**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి) :**
శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి పటేల్ కుంట పార్కు దగ్గర ఫస్ట్ కేర్ ఫార్మసీ ఆధ్వర్యంలో మేనేజర్ శేఖర్ సహకారంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, బిఎంఐ తదితర వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఫస్ట్ కేర్ ఫార్మసీ మేనేజర్ శేఖర్ మాట్లాడుతూ ఈ ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మూడు నెలలకోసారి వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు.



వైద్యుల సూచనల మేరకు తగిన మందులు వాడాలనీ పోషక విలువలున్న ఆహారం తీసుకొని, ప్రతి రోజు తప్పనిసరిగా వ్యాయామం చేయాలని సూచించారు. ఫస్ట్ కేర్ ఫార్మసీ ఆధ్వర్యంలో ఇలా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడానికి ముఖ్య ఉద్దేశం ప్రజలకు తమ ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని, సరైన సమయంలో వైద్య పరీక్షలు చేయించుకొని డాక్టర్ సలహా మేరకు తగిన మందులు వాడితే ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చని ఆయన తెలిపారు. ఇన్చార్జి సురేష్, ఫస్ట్ కేర్ ఫార్మసీ సిబ్బంది వైద్య పరీక్షలు చేశారు. వైద్య శిబిరం అనంతరం కూడా ఆల్విన్ కాలనీలోని ఫస్ట్ కేర్ ఫార్మసీలో బిఎంఐ పరీక్షలు ప్రతిరోజు ఉచితంగా నిర్వహించబడునని, ఈ అవకాశాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలని శేఖర్ తెలిపారు. వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 8125033352

# ఒంగోలు చేరిన రామన్న-వెంకన్న మహా పాదయాత్ర

**-త్రివేణి అధినేత వీరేంద్ర చౌదరిని సత్కరించిన వినయకుమార్ పుట్ట**



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):**
త్రివేణి విద్యా సంస్థల చైర్మన్, గొల్లపూడి వీరేంద్ర చౌదరి 2004 ఏడాది నుండి ప్రతీ లీపు సంవత్సరం (నాలుగేళ్లకు ఒకసారి) భద్రాచల రామయ్య సన్నిది నుంచి తిరుమల శ్రీవారి సన్నిదికి పాదయాత్ర సాగిస్తున్నారు.ఈ క్రమంలోనే 18/09/24 పౌర్ణమి నాడు 7వ సారి మహా పాదయాత్ర ప్రారంభించి నేడు ఒంగోలు సమీపంలోని వారి స్వగ్రామమైన దొడ్డవరానికి చేరుకున్నారు.ఈ క్రమంలో శేరిలింగంపల్లికి చెందిన ప్రముఖ యోగ శిక్షకులు పుట్ట వినయకుమార్ గౌడ్ త్రివేణి సిబ్బందితో కలసి వారి అధినేత గొల్లపూడి వీరేంద్ర చౌదరిని సత్కరించి, అభినందనలు తెలిపారు.వారి యోగక్షేమాలు తెలుసుకోని,తిరుమల వరకు వారి పాదయాత్ర నిర్విఘ్నంగా కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం వీరేంద్ర చౌదరి యాత్రా బృందంతో కలసి 7 వేల అడుగులు పాదయాత్ర చేశారు. శ్రీవారి కటాక్షంతోనే మాహా పాదయాత్రలో భాగస్వామ్యం అయ్యామని,ఈ అవకాశం కల్పించిన త్రివేణి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గడీల శ్రీధర్ గౌడ్, త్రివేణీ సీఆర్ఓలు సాయి నర్సింహా రావు, వెంకట్రావు,ఏసీఆర్ఓలు నరేష్,సతీష్, ఇంచార్జీలు రామకృష్ణ, కోటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**(ప్రజా జ్యోతి సెప్టెంబర్29 తలకొండపల్లి)**
రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని పెద్దూర్ తాండ గ్రామంలో మేఘవత్ హర్య ఆనారోగ్యంతో మరణించడం జరిగింది.తండా నాయకుల ద్వారా దేవుని పడకల్ పెద్దూర్ మాజీ యంపిటిసి మూడవత్ రఘు నాయుక్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ మాజీ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ కు తెలియజేయడం జరిగింది.వెంటనే స్పందించి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తూ తన ట్రస్టు ద్వారా 3000 రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవుని పడకల్ పెద్దూర్ మాజీ యంపిటిసి సభ్యుడు మూడావత్ రఘు నాయక్ గ్రామ పెద్దలు పడకల్ మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ ,కేతావత్ టీక్యి నాయక్,మాజీ ఉపసర్పంచ్ దేవి నరేష్, మాజీ వార్డు మెంబర్ కేతావత్ పుల్యి మూడవత్ చందర్ నాయుక్,కేతావత్ రమేష్ నాయక్ యువకులు కేతావత్ రాజ్ కుమార్ తదితరులు

## ప్రముఖులను కలిసిన గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుకా,వైస్ చైర్మన్ భాస్కర్ చారి



అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్ గా పేరున్న గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ కు నూతనంగా తెలంగాణ ప్రభుత్వం నియమించిన మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,వైస్ చైర్మన్ సిహెచ్.భాస్కర్ చారిలు తమ నియామకానికి కృషిచేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందుమూల పరమేశ్వర్ రెడ్డిలను ఆదివారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు తమ నియామకానికి కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ అభివృద్ధి కోసం తమ పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ డైరెక్టర్లు రఘుపతి రెడ్డి,నవ రాజ్, అంజయ్య, మచ్చేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, గణేష్ నాయక్, నవ రాజ్, గోవర్ధన్ రెడ్డి, వెంకట్ గుప్తా, జైపాల్ రెడ్డి, మేకం లక్ష్మి, నరసింహ, ఇబ్రహీం పాల్గొన్నారు.

## మృతిని కుటుంబానికి ఆర్థిక సాయం

-అందించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి



(ప్రజా జ్యోతి సెప్టెంబర్29/ తలకొండపల్లి)

తలకొండపల్లి మండల పరిధి జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన మీసాల మహేష్ మరణించడం జరిగింది విషయం విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరు ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబానికి సంఘీభావం తెలిపే వాళ్ల నాన్నగారిని ఓదార్చి 3000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసం పని చేస్తాం

-టీయుడబ్ల్యూజే(ఐ జెయు) మేడ్చెల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు

-కూకట్ పల్లి లో ఇండ్ల పట్టాల కోసం దరఖాస్తుల స్వీకరణ



కూకట్ పల్లి, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి) :

జర్నలిస్టుల సంక్షేమమమే ధ్యేయంగా టీయుడబ్ల్యూజే(ఐ జెయు) పని చేస్తుందని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు తెలిపారు. కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏఎస్ రాజు కమ్యూనిటీ హాల్లో జరిగిన వర్కింగ్ జర్నలిస్టుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో జర్నలిస్టుల విలువలు నానాటికి పడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు స్వీయ నియంత్రణతో విధి నిర్వహణలో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న రోజుల్లో జర్నలిజానికి మరింత గడ్డుకాలం రానందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం గత పది సంవత్సరాలుగా యూనియన్ అనేక పోరాటాలు చేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం చేపడుతున్నటువంటి విలేకరుల వివరాల సేకరణ అనంతరం నియోజకవర్గాల వారీగా లిస్టులను తయారుచేసి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కి అందజేస్తామని స్పష్టం చేశారు. ఆయన నుంచి ప్రభుత్వానికి నివేదిక అందజేసేందుకు రాష్ట్ర యూనియన్ నాయకులు కృషి చేస్తున్నారని తెలిపారు. సంఘాల కతీతంగా నియోజకవర్గంలో పనిచేస్తున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టుల వివరాలను సేకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లు అసలు ఎవరు కొసరు ఎవరు అనేది తేల్చాల్సిన బాధ్యత మనపైనే ఉందని స్పష్టం చేశారు. అర్హులందరినీ గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల నుంచి ఇండ్ల పట్టాల కోసం దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. కార్యక్రమంలో కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కరీం, ప్రధాన కార్యదర్శి ఎర్ల రంజిత్, జిల్లా నాయకులు నవీన్ రెడ్డి, తిరుపతి,గంగరాజు, నరసింహారావు, సీనియర్ జర్నలిస్టులు వెంకటేశ్వర్ రావు, మురళీ , నిమ్మల శ్రీనివాస్, హరిబాబు,సామెల రాము తదితరులు పాల్గొన్నారు

## నేటి నుండి కూకట్ పల్లి లో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు

– ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..

కూకట్ పల్లి, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి) :



ప్రతి సంవత్సరం ఎంతో అత్యంత వైభవంగా జరిగే బతుకమ్మ వేడుకలు సోమవారం నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ వేడుకలు కూకట్ పల్లి లో అత్యంత వైభవంగా జరుపుతున్నామని, అలాగే ఈ సంవత్సరం కూడా జరుగు వేడుకలకు సర్వం సిద్ధం చేశామని అన్నారు. ఇందులో భాగంగా సోమవారం మొదటి బతుకమ్మ, మంగళవారం పెద్దల అమావాస్య, 8న అట్ల బతుకమ్మ, 9న బతుకమ్మ అలిగిపోవడం పదవ తేదీన సద్దుల బతుకమ్మ.. 12వ తేదీన విజయదశమి వేడుకలు అత్యంత ఘనంగా కుకట్ పల్లి నియోజకవర్గంలో నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని, అలాగే చివరి రోజైన విజయదశమి రోజున కూకట్ పల్లి రామాలయం వద్ద సాయంత్రం 5:30 గంటలకు జమ్మి పూజ, రంగధాముని చెరువు వద్ద విద్యుత్ కాంతుల వెలుగులతో మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించే బతుకమ్మ వేడుకలకు కనులవిందు చేసే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి మహిళలు భక్తులు, పెద్ద ఎత్తున తరలివచ్చి బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటారని ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా ప్రతిరోజు కూకట్ పల్లి లో జరుగు బతుకమ్మ వేడుకల్లో కూకట్ పల్లి గ్రామ మహిళలు కూడా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందగలరని కోరారు.

## ఇంటి పైకి బుల్డోజర్ వెళ్లాలంటే ముందు నన్ను దాటాలి

-ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలకు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి భరోసా

అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)



హైడ్రా కూల్చివేతలలో భాగంగా ఇటీవల అధికారులు ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీలలో మార్కింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ఆయా కాలనీలో పర్యటించి వారికి మనోధైర్యం కలిగించారు. అధికారులు ఎలాంటి మార్కింగులు చేసిన మీరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, మీకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా తాను అండగా ఉంటానని నియోజకవర్గం ప్రజలకు భరోసా కల్పించారు.మీ ఇంటి పైకి బుల్డోజర్ రావాలంటే ముందు తనను దాటాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా చేయాల్సిన కూల్చివేతలను తమ ఇష్టానుసారంగా కూల్చివేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని, పేదల ఇళ్లపై జరుగుతున్న కూల్చివేతలను నిలిపి వేసేందుకు అన్ని పార్టీలను కలుపుకుపోతామని ఆయన కాలనీవాసులకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో అనంతుల రాజిరెడ్డి,లింగాల రాహుల్ గౌడ్, తోట మహేష్ యాదవ్, సొంటి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్ అయ్యప్ప సొసైటీ భవనమును ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ పరిధిలోని అయ్యప్ప సొసైటీ లో అయ్యప్ప సొసైటీ ఆఫీస్ బిల్డింగ్ ను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పిఏసి చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ... అయ్యప్ప సొసైటీ ఆఫీస్ భవనం ను త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టి ఆదివారం అందుబాటులోకి తీసుకురావడం చాలా సంతోషకరమైన విషయం అని,ఆఫీస్ బిల్డింగ్ ను కాలనీ సంక్షేమం,అభివృద్ధి కోసం చక్కగా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు.అదేవిధంగా ఆఫీస్ భవనంలో లో సమావేశాలు,సభలు,చిన్న చిన్న ఫంక్షన్ లు , జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా భవనం నిర్మించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.కాలనీ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని,మరిన్ని నిధులు కేటాయించడానికి సిద్ధం అని ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి వచ్చిన పరిష్కరిస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.మాదాపూర్ డివిజన్,శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయ శక్తుల కృషి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, అయ్యప్ప సొసైటీ ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి,సెక్రటరీ కె.వి రావు, వైస్ ప్రెసిడెంట్ డి.వి రత్నం, ట్రెజరర్ ఎంవివికె.ప్రసాద్, ట్రెజరర్ ఎస్ కె వి. తిరుపతి రాజు, కమిటీ మెంబర్లు భవాని,పద్మజ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభం





**-హర్షం వ్యక్తం చేసిన ప్రజలు, ప్రయాణికులు**

**రాజాపూర్ సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి ):-**

రాజాపూర్ మండల కేంద్రంలోని ఒకటవ వార్డు, రెండవ వార్డులో గల ఆర్వీ అలీ ఇంటి నుంచి వాటర్ ట్యాంక్ వరకు అలాగే తోట్ల శంకరయ్య ఇంటి నుంచి ఈదమ్మ నర్సింలు ఇంటి వరకు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి నిధులతో ఆదివారం సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. గత కొన్ని రోజుల నుండి సిసి రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నామని... ఆయా వార్డు ప్రజలు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో స్పందించిన ఆయన 20 లక్షల ఎమ్మెల్యే నిధులతో 600 మీటర్ల మేర సిసి రోడ్డు ఏర్పాటుకు కృషి చేసినట్లు వారు తెలిపారు. సిసి రోడ్డు పనులు ప్రారంభించడం పట్ల పలువురు వార్డు సభ్యులు, ప్రయాణికులు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజాపూర్ గ్రామ ప్రజలు, యువకులు తదితరులు ఉన్నారు.

# శ్రీ కృష్ణా యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ క్యాంపును ప్రారంభించిన

**-ఎమ్మెల్సీ ఎం.ప్రభాకర్ రావు**

**-వి. జగదీశ్వర్ గౌడ్**

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):**

శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం నందు ఏర్పాటు చేసిన మెగా మెడికల్ క్యాంప్ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ ఎం.ప్రభాకర్ రావు,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో అపోలో హాస్పిటల్స్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపును ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులను,వైద్యులను అభినందించారు. ఈ సందర్భంగాఎమ్మెల్సీ ప్రభాకర్ రావు మాట్లాడుతూ..శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే తమ అంతిమ లక్ష్యం అని,శ్రీ కృష్ణ యూత్ సభ్యులు ఎప్పుడు ఇలాంటి మరిన్ని సేవ కార్యక్రమాలతో ముందుకు సాగాలని కోరారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు అవసరం ఉన్న అన్ని రకాల వైద్య సేవలను అందించాలని అందుకు మా వంతు సహకారం ఉంటుందని అపోలో హాస్పిటల్స్ డాక్టర్లను కలిసి వివరించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ నర్సింగ్ రావు,గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ గౌడ్,శ్రీ కృష్ణ యూత్ ప్రెసిడెంట్ అభిషేక్ గౌడ్,నియోజకవర్గ నాయకులు రాములు గౌడ్,కృష్ణ యాదవ్,శశాంక్ రావు,రోహిత్ గౌడ్,వివేక్ గౌడ్,కృష్ణ గౌడ్,సురేష్ గౌడ్,సత్యజిత్ గౌడ్,దేవేందర్ ముదిరాజ్,అరవింద్ గౌడ్,అనంత రామ్ గౌడ్,మహేష్ గౌడ్,సయ్యద్ చంద్,సుధీర్,కార్తిక్,సంగమేష్,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## రెండు బైకులు డి కొని చిన్నపిల్లవాడు మృతి

**కేశంపేట సెప్టెంబర్ 29 ( ప్రజా జ్యోతి)**



కేశం పేట మండల పరిధిలోని కంకిరాల తండాకు చెందిన వాక్కుడావత్ రమేష్ అతని భార్య పద్మ 45 రోజుల చిన్న బాబును తీసుకొని 28 తారీకు సాయంత్రం ఏడున్నర గంటల ప్రాంతంలో గల మోటార్ సైకిల్ పై నిర్దవెల్లి వైపు వెళు తుండగా రెయిన్బో వెంచర్ సమీపంలో కేశంపేట గ్రామానికి చెందిన యాదయ్య TS 07GS 3846 నెంబర్ గల మోటార్ సైకిల్ ఎదురెదురుగా ఢీకొనడంతో వాకుడావత్ రమేష్ వాకుడవత్ పద్మ వారి బాబు అక్కడికక్కడే పడి తీవ్ర గాయాలు కావడంతో వీరిని శంషాబాద్ లో గల ట్రైడెంట్ హాస్పిటల్కు తరలించారు అక్కడ డాక్టర్ 45 రోజుల చిన్న బాబును పరిశీలించి బాబు తలకు బలమైన గాయాలు అయినట్లు డాక్టరు తెలిపారు పరిస్థితి విషమించడంతో వీరిని నీలోఫర్ ఆసుపత్రికి తరలించారు ఆస్పత్రిలో 45 రోజుల బాబు అప్పటికే మరణించినట్లు డాక్టర్ నిర్ధారణ చేశారని తెలిపారు యాక్సిడెంట్ చేసిన యాదయ్య పై కఠినమైన చర్య తీసుకోవాలని తండ్రి వాకుడవత్ నరసింహ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు ఈ విషయమై కేశంపేట ఎస్సై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై రాజకుమార్ తెలిపారు.

# సీసీ రోడ్లను పరిశీలించిన కార్పొరేటర్ హమీద్ పటేల్



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గం లని కొండాపూర్ డివిజన్ పరిధిలో నూతనంగా వేస్తున్న రోడ్ల నిర్మాణ పనులను పర్యవేక్షించిన కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్.కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ్ నగర్ లో 12.5 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో చేపట్టిన నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను,స్థానిక నాయకులతో కలసి ఆదివారం కార్పొరేటర్ హమీద్ పటేల్ పర్యవేక్షించారు.త్వరతగతిన పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోనికి తీసుకోని రావాలని కాంట్రాక్టర్ కు,సంబంధిత అధికారులకు కార్పొరేటర్ హమీద్ పటేల్ సూచించటం జరిగింది. అదేవిధంగా నాణ్యమైన రోడ్లు వేయాలని అధికారులకు కాంట్రాక్టర్లకు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే యాదయ్య



చేవెళ్ల సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల సివిల్ సప్లై శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి భౌతిక కాయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి లతో కలిసి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య నివాళులర్పించారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

**– 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న చన్వెల్లి జిల్లా పరిషత్ పదవ తరగతి విద్యార్థులు**



చేవెళ్ల సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి):

చేవెళ్ల మండలం చన్వెళ్లి గ్రామంలో 1997–1998 లో చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాని 25 సంవత్సరాల తర్వాత ఆదివారం ఫామ్ హౌస్ లో నిర్వహించారు. వివిధ రంగాలలో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరికొకరు పలకరించుకొని వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. 25 సంవత్సరాల తర్వాత కలిసిన విద్యార్థులంతా ఆనందంగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు రాంప్రసాద్, మాజీ ఎంఈఓ విజయ్ కుమార్, బలవంత్ రెడ్డి, అనంతం, బుచ్చిరెడ్డి లను పూర్వ విద్యార్థుల ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద కళాశాల ప్రిన్సిపల్ జైపాల్ రెడ్డి, భూపాల్, యాదయ్య, నర్సింలు, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్, సుదర్శన్, రవికుమార్, మల్లికార్జున్, భూపతి రెడ్డి, దయానంద రెడ్డి, తిరుపతి రెడ్డి, సరిత, రాధిక, వనిత, మమత, పద్మ, అరుంధ, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# ఈ దారిలో నిత్యం ప్రమాదాలు అను శీర్షికకు స్పందన





**– మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామస్తులు యువకుల సహాయంతో రోడ్డుకిరువైపులా మొరం మట్టి**

చేవెళ్ల సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి):

ప్రజా జ్యోతి దినపత్రికలో వచ్చిన "ఈ దారిలో నిత్యం ప్రమాదాలు" అని వెలువడిన వార్తకు గ్రామస్తులు స్పందించారు.చేవెళ్ల మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు యువకులు చేవెళ్ల నుంచి ఊరెళ్ళ గ్రామానికి వెళ్లే రహదారికి ఇరువైపులా జెసిబి తో త్రవ్వించి మొరం మట్టితో ఆదివారం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... వంశీరాం బిల్డర్స్ మొరం సహకారం చేయగా గ్రామంలోని ట్రాక్టర్ యజమానులు తమ ట్రాక్టర్లు పనిచేసేందుకు ఫ్రీగా ఇచ్చారన్నారు. వైస్ ఎంపీపీ వాహనాలకు అయ్యే మొత్తం డీజిల్ ఖర్చులకు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. ఈ మార్గంలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని చాలామంది ప్రాణాలు కోల్పోయారని చాలామంది క్షతగ్రతులు అయ్యారన్నారు. గ్రామానికి వచ్చే వాహనాలు ఎదురు ఎదురుగా వచ్చినప్పుడు రోడ్డుపై క్రాస్ అయ్యేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కు ఎన్నిసార్లు సమస్యలు విన్నవించిన నిర్లక్ష్యం వహించారన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాంగిర్, మాజీ ఉపసర్పంచ్ విఠలయ్య, మాజీ వార్డు సభ్యులు రవీందర్, శ్రీ పాల్, యాదయ్య, ఎండి ఫిరోజ్, పవన్, శ్రీకాంత్,, మహేందర్, బాయికాడ యాదయ్య,మేరెళ్ళ వెంకటేష్, ప్రవీణ్, ప్రభు, ఎండి పాషా, మల్లేష్, శెట్టి రమేష్, బుగ్గయ్య, బ్యాగరి శివ, నవీన్, శ్రీకాంత్, కరుణాకర్, ఎండి మోహిజ్, వినయ్, శ్రీను, చిన్న, శ్రావణ్, మాల రాజు, ఎండి ఆసిఫ్, మేరెళ్ల శీను గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి

29 Sep 2024 - Page 11

## ఈ దారిలో నిత్యం ప్రమాదాలు

– ద్విచక్ర వాహనదారుడు అదుపుతప్పి తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైనం

– గ్రామంలో 300 ఎకరాల ఆసామి ఉన్న మట్టిపోయకపోవడం వెనుక మర్మమేంటి

చేవెళ్ల సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):

చేవెళ్ల మండలం ఊరెళ్ళ గ్రామం రోడ్డులో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. శంకర్పల్లి, తంగెడపల్లి వికారాబాద్ నవాబ్ పేట్ , హైదరాబాద్ వెళ్లే ప్రయాణీకులు ఈ రోడ్డులో ప్రయాణిస్తుంటారు. రోడ్డు చిన్నదైన వాహనాల రద్దీ బాగా పెరిగింది. రోడ్డుకు ఇరువైపులా ఉన్న మట్టి పూర్తిగా కుంచించుకుపోయి స్వీటు నుండి ఫిట్ నర వరకు మట్టి కొట్టుకుపోయింది. దీంతో ఎదురుగా వస్తున్న వాహనాలు పాసయే పరిస్థితి లేక నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. చేవెళ్లలోని ఓ పెట్రోల్ బంకులో పనిచేసుకునే బీర్ల వెంకటేష్ అనే వ్యక్తి శనివారం ద్విచక్ర వాహనంపై వెళ్తూ ప్రమాదానికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో వెంకటేష్ కాళ్లు చేతులు శరీర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. అతను చేవెళ్ళ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో చికిత్స పొందుతున్నారు. ఈ రోడ్డు శాంక్షన్ అయినప్పటికీ పనులు ప్రారంభించలేరు. ఊరెళ్ళ గ్రామంలో దాదాపు 300 ఎకరాల వరకు భూమి కొనుగోలు చేసిన ఆసామి ఉన్న గ్రామానికి వెళ్లే రోడ్డుకు ఇరువైపుల మట్టి పోయించకపోవడం వెనుక మర్మమేంటో శోచనీయం. ఇకనైన స్థానిక నేతలు స్పందించి రోడ్డు అయ్యేంతవరకు ఇరుప్రక్కన మట్టి పోసి ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

# వంద బాలచెలిమి గ్రంథాలయాల ఏర్పాటే లక్ష్యం

**–చిల్డ్రన్స్ ఎడ్యుకేషల్ అకాడమీ అధ్యక్షులు మణికొండ వేదకుమార్**

ముషీరాబాద్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి) :



చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ బాల చెలిమి గ్రంథాలయాల నిర్వహణపై కార్యశాల శనివారం ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ సెమినార్ హాలులో చిల్డ్రన్స్ ఎడ్యుకేషల్ అకాడమీ అధ్యక్షులు, బాలచెలిమి, దక్కన్ ల్యాండ్ పత్రికల సంపాదకులు మణికొండ వేదకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వేదకుమార్ చిల్డ్రన్స్ ఎడ్యుకేషల్ అకాడమీ లక్ష్యాలు, కార్యచరణ గురించి వివరించారు. అందులో భాగంగా సృజనాత్మక కార్యక్రమాల నిర్వహణతో 15 జిల్లాలలో బాల చెలిమి గ్రంథాలయాలు ఏర్పాటు చేశామన్నారు. 100 బాల చెలిమి గ్రంథాలయాలను ఏర్పాటు చేయడం తమ లక్ష్యమని తెలిపారు. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ డా.రియాజ్ మాట్లాడుతూ వేదిక ప్రాంగణాన్ని తెలంగాణ చైతన్యాన్ని కలిగించే ప్రదేశంగా చూస్తానన్నారు. అనేక కోణాలలో కనిపించే అతి కొద్ది మందిలో వేదకుమార్ ముఖ్యులని, అతను వ్యక్తి కాదు, వ్యవస్థ అన్నారు. రాబోయే గ్రంథాలయ వారోత్సవలలో భాగంగా బాలచెలిమి వారియర్స్ తో ఒక పూట సమావేశం ఏర్పాటు చేస్తానన్నారు. పుస్తక ప్రదర్శనశాలలో కూడా బాలచెలిమి సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. బాలచెలిమి గ్రంథాలయ ప్రాముఖ్యతను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళతానని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.బి.వెంకటేశ్వర్లు, ప్రొ.డా.చెకోని రవికుమార్, రచయిత్రి అమరవాది నీరజ, మహా అకాడమీ, డైరెక్టర్ మల్లికార్జున రావు, సంఘ సేవకుడు రాజలింగం ప్రసంగించారు. ఈ కార్యశాలలో బాల చెలిమి రాష్ట్ర కన్వీనర్ గరిపల్లి అశోక్ కుమార్, గ్రంథాలయ కో-ఆర్డినేటర్ ఖైజర్ భాషా, బాలల రచయితలు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వనస్థలిపురంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ రీజనల్ కాన్ఫరెన్స్

అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి)

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్ లోగల కన్యకా పరమేశ్వరి దేవస్థానం వారి ఫంక్షన్ హాల్ లో ఆదివారం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వాసంతి - కృష్ణ ల వైభోగ సదస్సు కు కలకొండ వాసంతి కృష్ణయ్య ల అధ్యక్షత న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ అక్కిరాల శ్రీనివాస్ హాజరైనారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వాసంతి కృష్ణయ్య లు నిరుపేద కుటుంబంలో జన్మించి ఉన్నత విద్యను అభ్యసించి తోటి వారికి సేవ చేయాలన్న దృక్పథంతో వాసవి క్లబ్ సంస్థలో ఇంటర్నేషనల్ రీజన్ చైర్ పర్సన్స్ గా ఉంటూ వారు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చిన ఘనత వారికి దక్కుతుందని కొనియాడారు. ఈ సందర్భంగా వివిధ హోదాల్లో పదవీ విరమణ పొందిన 30 మంది ఉపాధ్యాయులను వారు అందించిన సేవలను గుర్తించి శాలువతో ఘనంగా సత్కరించి మెమొంటోలను అందజేశారు. వీరిలో పోలిశెట్టి రమేష్ 2007వ సంవత్సరంలో జాతీయ



ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు పొందడం జరిగింది. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన వారు ఉన్నారు. ఈ వేదికపై అందర్నీ సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ గవర్నర్ సూరిశెట్టి నరసింహగుప్త తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





-ఏళ్ల తరవాత కలిసిన.. స్నేహబంధం

-కోహెడ- 1998/99, బస్వాపూర్- 2005/06

కోహెడ సెప్టెంబర్.29 (ప్రజా జ్యోతి)

కోహెడ మండలంలో ఆదివారం 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కోహెడలో.. శ్రీలక్ష్మి ఫంక్షన్ హాలులో కోహెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1998/99 తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ క్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం కొందరు విద్యార్థులు, ఉపాధ్యాయులు అమరులైన విద్యార్థులకునివాళు లర్పించారు. విద్య అందించిన ఉపాధ్యాయులను సాదరంగా ఆహ్వానించి సత్కరించారు. 25 ఏళ్ల తర్వాత కలుసుకున్న వారిద్దరూ ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. మండలంలోని బస్వాపూర్‌లో.. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో.. 18 సంవత్సరాల తీపి జ్ఞాపకాలు, 2005/06 పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. కొన్నాళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకుని చదువుకునే రోజుల్లో మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు. అనంతరం మృతి చెందిన స్నేహితులకు నివాళులు అర్పిస్తూ మౌనం పాటించారు. విద్యా బోధన అందించారు, ఉపాధ్యాయుల ఆశీస్సులు తీసుకున్నారు.

# సాహితీ శిఖరం విజయభారతికి ఘన నివాళి

-ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న

రాయపోల్ సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి



కవి రచయిత శాంతి శిఖరం సాహితీ శిఖరం బోయి విజయభారతి మృతి సాహితీ లోకానికి తెలుగు ప్రజలకు తీరని లోటని ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న అన్నారు. ఆదివారం బోయ విజయభారతి భౌతికకాయానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు నేలపై బాబాసాహెబ్ అంబేద్కర్ భావజాలాన్ని, మహాత్మ పూలే సంస్కరణ ఉద్యమాలను తన రచనల ద్వారా ప్రచారం చేశారని గుర్తుచేశారు. బోధిసత్వ అంబేద్కర్, మహాత్మ పూలే జీవిత చరిత్రలను రాసి సమాజానికి స్ఫూర్తిని నింపిన మహనీయురాలు విజయభారతి అని ఆయన పేర్కొన్నారు. దళిత బహుజన వర్గాలకు నిరంతరం నిఘంటువులా పనిచేసిన వాళ్లలో ప్రథమురాలిగా బోయి విజయభారతి నిలుస్తుందని అన్నారు. 1967 లోనే ఉస్మానియా యూనివర్సిటీ నుంచి తెలుగు శాఖలో పీహెచ్డి పట్టా పొందిన రెండో మహిళగా చరిత్ర సృష్టించారని తెలియజేశారు. నిజామాబాద్ గిరిరాజా కాలేజీలో తెలుగు శాఖ అధ్యక్షురాలిగా సుమారు దశాబ్దం పైగానే ఆమె విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారని గుర్తు చేశారు. బహుజన సాహిత్యంలో పరిశోధన ఒకవైపు, మరోవైపు అస్పృశ్యత, కుల వివక్షతల పై విమర్శనాత్మకంగా తను రచనలు కొనసంగించారని పేర్కొన్నారు. డాక్టర్ బోయి విజయభారతి భౌతికకాయానికి నివాళులర్పించిన వారిలో సీనియర్ ఐఏఎస్ అధికారులు కొప్పుల రాజు, దాన కిషోర్, మహబూబ్ నగర్ కలెక్టర్ బోయి విజయేంద్ర, దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ గడ్డం ఝాన్సీ, ప్రొఫెసర్ సుధారాణి, ఆఫీసర్స్ ఫోరం కన్వీనర్ సిదోజి రావు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దుర్గం భాస్కర్, సీనియర్ జర్నలిస్టు బండారు రాజు, డాక్టర్ అరుణ, పలువురు అధికారులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# సూరజ్ శాంతకుమార్ కు ఐకాన్ ఆఫ్ ది జ్యువెలరీ ఇండస్ట్రీ-24 అవార్డు




ముషీరాబాద్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి) :

కీర్తిలాల్స్ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ కు ఐకాన్ ఆఫ్ ది జ్యువెలరీ ఇండస్ట్రీ-2024 అవార్డు లభించినట్లు నిర్వాహకులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ నేషనల్ జ్యువెలరీ అవార్డ్స్-24లో ఆల్ ఇండియా జెమ్ అండ్ జ్యువెలరీ డొమెస్టిక్ కౌన్సిల్(జిజెసి) ఈ అవార్డును ప్రధానం చేసిందన్నారు. ఈ మేరకు ఇండియా జెమ్ అండ్ జ్యువెలరీ షో(జీజెఎస్) దిగ్గజ వేడుక ప్రతిష్టాత్మక జిజెఎస్ నైట్ కార్యక్రమంలో కీర్తి లాల్స్ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ ఈ అవార్డు అందుకున్నట్లు చెప్పారు. ఆభరణాల పరిశ్రమకు అందించిన విశేషమైన సేవలకు గుర్తింపుగా, డిజైన్, నవ్యావిష్కరణ, వ్యాపార నాయకత్వాల్లో శ్రేష్టమైన నైపుణ్యాలకు ఈ పురస్కారం అందజేసినట్టు తెలిపారు. దీంతో పాటు స్టోర్ ఆఫ్ ది ఇయర్(సౌత్), రింగ్ ఆఫ్ ది ఇయర్, థీమ్ బేస్డ్ జ్యువెలరీ, బ్రైడల్ జ్యువెలరీ ఆఫ్ ది ఇయర్(కలర్ స్టోన్) నాలుగు విభాగాల్లో కూడా కీర్తిలాల్స్ పురస్కారాలను పొందిందన్నారు. ఈ కార్యక్రమంలో జీజేసీ డైరెక్టర్లు అశోక్ కుమార్ జైన్, సమర్ కుమార్ డి ఈ, సాహిల్ మెహరా, ఆసీస్ కొహారీతో పాటు జ్యువెల్ ట్రెండ్స్ డైరెక్టర్ గోవింద్ వర్మ పాల్గొన్నారు.

# మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన సామ రంగారెడ్డి



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

ఆదివారం ఉదయం 11: 00 గంటలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మన్ కి బాత్ కార్యక్రమాన్ని హస్తినాపురం జెడ్పీ రోడ్డు చౌరస్తా జంక్షన్ లో కార్యకర్తలు, కాలనీ వాసులతో కలిసి వీక్షించిన రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగా రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన పాలకవర్గానికి అభినందనలు

ప్రజా జ్యోతి ఎల్బీనగర్ ప్రతినిధి



గడ్డి అన్నారం మార్కెట్ కమిటీకి నూతనంగా నియమితులైన పాలకవర్గం ప్రతినిధులు .. చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ , మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ బంజారా హిల్స్ లోని వారి నివాసానికి వచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్చం అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కొహెడలో నూతన మార్కెట్ నిర్మాణం తదితర అభివృద్ధి విషయాలపై వారు మధుయాష్కి గౌడ్ తో చర్చించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ భాస్కరా చారి, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన నీలి శ్రీనివాస్

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 29:



జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రానికి చెందిన నీలి శ్రీనివాస్ కు,చత్తిస్గడ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎస్ఎ,సంపత్ కుమార్ ఆధ్వర్యంలో గద్వాల గ్రంధాలయ చైర్మన్ గా నియమించిన సందర్భంగా నీలి శ్రీనివాస్ మాజీ ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

# జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా అడ్వకేట్ రాజేందర్

-సన్మానించిన ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షుడు మహబూబ్ అలీ



అచ్చంపేట సెప్టెంబర్ 29( ప్రజా జ్యోతి ):

నాగర్ కర్నూల్ జిల్లా నూతన గ్రంథాలయ చైర్మన్ గా అచ్చంపేట పట్టణానికి చెందిన అడ్వకేట్ గంగాపురం రాజేందర్ ను కలిసి ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షుడు మహబూబ్ అలీ సన్మానం చేసి శు భాకాంక్షలు తెలిపారు. మహబూబ్ అలీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుర్తిస్తుందని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నియమించినందుకు గాను ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు శ్రీరాం నాయక్, తాలూకా సలహాదారులు వెంకటేష్, ఉప్పునుంతల మండల ఐఎన్టియూసీ అధ్యక్షుడు రామచంద్రయ్య, రాములు,రాజు, స్వామి గౌడ్ రఘు, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# రాయికోడ్ మండలంలో తనిఖీలు నిర్వహించిన సీఐ

సంగారెడ్డి సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి )



రాయికోడ్ మండల ఎక్స్ రోడ్ చిమ్నాపూర్ పరిధిలో ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం వాహనాల తనిఖీలో భాగంగా గంజాయి, డ్రగ్స్ నివారణలో భాగంగా నార్కోటిక్ డాగ్స్ ద్వారా సిఐ హనుమంతు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. కొత్త వ్యక్తులను ప్రశ్నిస్తూ వివరాలపై ఆరా తీశారు. ప్రయాణికుల తనిఖీ చేసి అనుమానిత వ్యక్తుల వివరాలను సేకరించి చర్యలు తీసుకుంటామన్నారు . మండలంలో ఏలాంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నారాయణ ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద స్కెచ్ తోనే రంగంలోకి దిగారు ఈటల సంచలన వ్యాఖ్యలు

-గత కొద్ది రోజులుగా హైడ్రాసంచలనం

-దీనితో మూసీ ప్రక్షాళన తెరమీదకి?

-డబ్బులు ఎక్కడ ఉన్నాయన్న ఆలోచన తో మూసీ పైకి మళ్లింది

ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి



హైదరాబాద్ నగరంలో హైడ్రా గత కొద్ది రోజుల నుంచి సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తాజాగా మూసీ నది ప్రక్షాళన, హైడ్రా గురించి మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు.ఆయన మీడియాతో మాట్లాడారు. ఎంపీ ఎన్నికల్లో నేను వచ్చే సమయం లేక రాలేకపోయాను నాకు సంపూర్ణ మద్దతు ఇచ్చి గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. శిరస్సు వంచి నమస్కరిస్తున్న టెక్నికల్ గా గెల్చింది ఈటెల రాజేందర్ కావచ్చు. కానీ గెలిచింది మల్కాజ్ గిరి ప్రజలు అన్నారు. రాజకీయ ప్రలోభాలు, దావతులు, కుట్రలు, విషపచారాలు ఎన్ని చేసినా నన్ను నమ్మి మీరందరూ ఓటు వేశారని తెలిపారు. మిషన్ భగీరథ, కాళేశ్వరం లాంటివి ఐపోయాయి. ఇక డబ్బులు ఎక్కడ ఉన్నాయని ఆలోచన చేసి మూసీ ప్రక్షాళనను తెరమీదకి తీసుకొచ్చారని పేర్కొన్నారు. 1,50,000 కోట్ల రూపాయలతో మూసీని ప్రక్షాళన చేస్తామని అంటున్నారు పెద్ద స్కెచ్ వేసుకొని రంగంలోకి దిగారని ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ లో చెరువులు మురికి నిలయాలుగా ఉన్నాయని చెరువుల పక్కన ఉండడం ఒక శాపం అని కానీ దిక్కు లేక ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే పదవి చక్కగా చేయలేదు. ఎంపీగా గెలిపిస్తే మల్కాజ్ గిరిని పట్టించుకోలేదు. ఒక ముఖ్యమంత్రిగా పని చేసిన అనుభవం లేదు. చెరువులు అంటే ఏంటో అవగాహన లేదని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

# బుల్డోజర్,జేసీబీ వచ్చినా మీ ఇళ్లను ఎత్త నిచ్చే ప్రశ్నే లేదు

-మాజీమంత్రి హరీశ్

-కొడంగల్లో సీఎం రేవంత్ ఇల్లు కుంటలోనే ఉంది

-ధైర్యంగా ఉండండి, ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవద్దు.

ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి



ధైర్యంగా ఉండండి, ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవద్దు. ఈ ప్రభుత్వం మీ ఇల్లు ముట్టుకోకుండా మేమే ఒక రక్షణ కవచం లాగా నిలబడతాం అన్నారు మాజీ మంత్రి హరీశ్ రావు. మూసీ పరివాహాక ప్రాంతాల బాధితుల ఇళ్లను పరామర్శించిన హరీశ్..అనంతరం మీడియాతో మాట్లాడారు. బుల్డోజర్ వచ్చినా, జేసీబీ వచ్చినా ముందు మమల్ని ఎత్తాలి తప్ప.. మీ ఇళ్లను ఎత్తనిచే ప్రశ్నే లేదు అన్నారు.



రేవంత్ రెడ్డి సుద్దపూస లెక్క మాట్లాడుతున్నాడు...కొడంగల్ లో సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు కుంటలో ఉందన్నారు.సర్వే నంబర్ 1138 రెడ్డికుంటలో సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు ఉంది.. అతని తమ్ముడి ఇల్లు ఎఫ్ టీఎల్ లో ఉంది. ముందు మీ ఇండ్లు కూల్చుకోండి తర్వాత పేద ప్రజల దగ్గరికి రండి అని డిమాండ్ చేశారు. మీకో న్యాయం పేద ప్రజలకు ఒక న్యాయమా? రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చిందన్నారు. రూ.4000 పెన్షన్ ఇవ్వమని అడిగితే ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని చెప్తున్నాడు.రైతులకు రైతు భరోసా 7500 వెయ్యమంటే దానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు అంటున్నాడు అన్నారు. మహిళలకు 2,500 ఇవ్వమని అడిగితే ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని చెప్తున్నారు.ఉద్యోగులకు ఇవ్వాల్సిన డీఏ అందజేయండి అంటే ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని చెప్తున్నాడన్నారు.ఏది అడిగినా డబ్బులు లేవు అంటున్న రేవంత్ రెడ్డి మరి మూసీ సుందరీకరణకు లక్ష 50 వేల కోట్లు ఎక్కడ నుంచి వస్తాయి? అని ప్రశ్నించారు.